సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం,8 జనవరి 2025



# ఈ నెల 10వ తేదీన పిఠాపురంలో డిప్యూటీ సిఎం పవన్ పర్యటన



**- పర్యటించే ప్రాంతాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ఈ నెల 10న పిఠాపురం పర్యటన నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జిల్లా ప్రజా పరిషత్, పంచాయతీ, డ్వామా, పశుసంవర్ధక శాఖ అధికారులు, జనసేన నాయకులు మర్రెడ్డి శ్రీనివాసరావుతో కలిసి ఉప ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను పరిశీలించారు. పిఠాపురం, గొల్లప్రోలు మండలాలోని మల్లం గ్రామంలోని గోకులం, విరవాడ, చేబ్రోలులో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలల మైదానాలు, పిఠాపురం మున్సిపాలిటీలో ఆర్ఆర్బీహెచ్ఆర్ జూనియర్ కళాశాల, పిఠాపురం పురపాలక ఉన్నత పాఠశాల, మైదానం, కుమారపురం గోకులాలు, గొల్లప్రోలు మండల ప్రజా పరిషత్తు కార్యాలయం దగ్గర నూతనంగా నిర్మిస్తున్న మండలం రెవెన్యూ అధికారి కార్యాలయం, యుపీహెచ్సీ భవనం, పొంపుహౌసులను జిల్లా కలెక్టర్ పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాటిపర్తి గ్రామంలో జరుగుతున్న మంచినీటి పైపు పనులను పరిశీలించారు. పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జేడ్పీ సీఈవో వీ.వీ.వీ.ఎస్.లక్ష్మణరావు, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్.సూర్యప్రకాష్ రావు, పిఠాపురం మున్సిపాలిటీ కమిషనర్ కనకారావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ వెలుగులకు మార్గదర్శి...
# ఉపాధ్యాయుడు

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్యబ్యూరో** : సమాజంలో ఏదైనా మార్పును తీసుకు రాగలిగే కొద్ది వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి మొదటి స్థానంలో నిలుస్తుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. కాకినాడ పిఆర్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో జనవరి 5నుంచి 8వ తేదీవరకూ జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవ 17వ విద్యా వైజ్ఞానిక మహాసభ మూడవరోజు మంగళవారంశాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు, బొర్రాగోపి మూర్తిలతో కలిసి జిల్లాకలెక్టర్ షణ్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన ఉపాధ్యాయ విద్యా వేత్తలకు, మేధావులకు శుభాకాంక్షలు తెలియజేశారు.1974లో ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవ వేడుకలు కాకినాడలో జరుపు




కోవడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈసమాజాన్ని ప్రభావితం చేసే వ్యక్తుల్లో ఉపాధ్యాయులు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటారని నేను గట్టిగా నమ్ముతానిఅన్నారు. స్వయంగా నాతల్లిదండ్రులు ఇద్దరూ ఉపాధ్యాయవృత్తిలో ఉన్నావారేనని, తమ ఇంట్లో పెళ్లిళ్లు ఇతర శుభ కార్యక్రమాలు ఇంకేం జరిగినా టీచర్లకు ఆహ్వాన పత్రికలు అందించిన తర్వాతే మిగిలినవారికి ఇవ్వడం జరుగుతుందన్నారు.అదేవిధంగా చిన్ననాటి నుంచి ఉపాధ్యాయుల సాధక బాధకాలుఅన్నిస్వయంగా పరిశీలించానన్నారు.

నోబెల్ పొజిషన్లో ఉన్న ఉపాధ్యాయులంతా ప్రతిరోజు ఒక మంచి సానుకూల దృక్పథంతో ముందడుగు వేయడం ద్వారా మరింత మందిని ప్రభావితం చేయడంతో పాటు ఈసమాజంలో మార్పు తీసుకు వచ్చేందుకు తమ వంతు బాధ్యతగా కృషిచేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్, ఎస్ఐఎఫ్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆత్రే ఇతర ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ జనవరి 10న జిల్లాలో పర్యటించనున్నందున అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పర్యటనకు చేపట్టవలసిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనవరి 10న పిఠాపురం నియోజక వర్గంలో పర్యటిస్తారని ఆయన తెలిపారు. జనవరి 10వ తేదీన ఉదయం 10 గంటల పిఠాపురం చేరుకుని, కుమారపురంలో మినీ గోకులం ప్రారంభిస్తారని, అక్కడి నుంచి పిఠాపురం గవర్నమెంట్ మున్సిపల్ హైస్కూల్లో జరిగే సభా కార్యక్రమానికి హాజరవుతారని అక్కడ ఏర్పాటుచేసిన స్టాల్స్ను పరిశీలించి, రథాల పేట లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని, అనంతరం సభా కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకు అవసరమైన ప్రణాళిక, ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. జనవరి 10న ఉపముఖ్యమంత్రి సభలో పాల్గొంటారని, సభా ప్రాంగణం అంతా గ్రామీణ ప్రాంతాన్ని తలపించే విధంగా సంక్రాంతి శోభ ఉట్టిపడే విధంగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. సభా ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు త్రాగునీరు, అంబులెన్సులు తదితర ఏర్పాట్లను చేపట్టాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఈ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డీఆర్వో జె.వెంకట్రావు, డీపీవో వి.రవికుమార్, డ్వామా పీడీ ఎ.వెంకట లక్ష్మి, జడ్పి సీఈవో వివివిఎస్ లక్ష్మణరావు, డిఎంహెచ్ఓ డా. జె.నరసింహనాయక్, పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్.సూర్య ప్రకాష్ రావు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్.విజయ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 42వ డివిజన్ స్వామినగర్ రాకపోకలకు పక్కా వంతెన నిర్మించాలి

**- సిపిఎం డిమాండ్**
**- నగర పాలక సంస్థ కమిషనర్ వారు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగర పాలక సంస్థ 42వ డివిజన్ స్వామినగర్ పరిసర ప్రజల రాకపోకలకు పక్కా వంతెన నిర్మించాలని సిపిఎం కాకినాడ నగర కమిటీ డిమాండ్ చేస్తోంది. ఈ సందర్భంగా సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ స్వామినగర్ ప్రాంతం 2015లో కాకినాడ నగర పాలక సంస్థలో విలీనమైందన్నారు. నగరానికి స్వామినగర ప్రాంతానికి తూరల వంతెన నిర్మించి చాలా కాలమైందన్నారు. గతంలో వంతెన ఐరన్ గ్రిల్ పాడైనప్పుడు ఇంద్ర పాలెం మన ఊరు మన బాధ్యత సంస్థ వారు రిపేరు చేయించారని తెలిపారు. ప్రస్తుతం వంతెన రిపేర్ వల్ల రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉందన్నారు. స్వామినగర్ నుండి విద్యార్థులు కాకినాడలో చదువుకుంటారని, స్వామినగర్ పరిసర ప్రాంతాలు కూడా ఇటీవల అభివృద్ధి చెందడం వల్ల వంతెన పై ట్రాఫిక్ పెరిగిందన్నారు. వంతెన రిపేర్ వల్ల ట్రాఫిక్కి అంతరాయం జరుగుతుందని, ప్రమాదకరంగా కూడా ఉందన్నారు. అదేవిధంగా వంతెనకు ఇరువైపులా అపారిశుధ్యం తాండవిస్తుందన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ స్పందించి యుద్ధప్రాతిపదికన స్వామినగర్ ప్రాంతానికి పక్కా వంతెన నిర్మించాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తోందన్నారు. అదేవిధంగా ఆ ప్రాంతంలో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని వీరబాబు ఒక ప్రకటనలో కోరారు.

## ఘనంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారి 12వ వార్షికోత్సవం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం మండలం హసన్బాద గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి 12వ వార్షికోత్సవం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో చాలా ఘనంగా నిర్వహించారు. శ్రీనివాసశర్మ బ్రహ్మత్వంలో తెల్లవారుజామున 5:00 నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు సామూహికంగా స్వయంగా అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం చేసుకునేటట్లు కమిటీ వారు ఏర్పాట్లు చేశారు. కాకినాడ వాస్తవ్యులు పడవల పూర్ణ చంద్రమౌళి, సూర్యకుమారి దంపతులచే మహాలక్ష్మీ శాంతి హెూమం, శ్రీనివాస కళ్యాణం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధికంగా పాల్గొన్నారు. అదేవిధంగా కాకినాడ వాస్తవ్యులు రుక్మిణి అమ్మవారికి పలు రకాల స్వీట్లతో సారె ఇవ్వడం జరిగింది, ఇందులో భాగంగా 300 చీరలు, మహిళా భక్తులకు పసుపు కుంకుమలతో ప్రసాదంగా అందజేసారు. అనంతరం మధ్యాహ్నం దాదాపు 1500 మంది భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గొల్ల పళ్ళ పద్మరాజు, చేనేత శ్రామిక నాయకులు దొంతంశెట్టి సత్య ప్రకాష్, బట్ట శ్రీను, కాలెపు గంగాధరం, కమిటీ సభ్యులు గోరు సత్యనారాయణ, వీవీఎస్ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, పిల్లి సూర్య ప్రకాష్, చింతపల్లి వీరభద్రరావు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఒక్క గుండె ఆగకూడదు...
# ఏ కుటుంబం బాధపడకూడదు

**- ఆరోగ్యమే మహాభాగ్యం పైలెట్ ప్రాజెక్టుకు శ్రీకారం - రక్తహీనత లేని రామచంద్రపురం సాధనే లక్ష్యం**
**- హార్ట్ స్ట్రోక్, క్యాన్సర్ మరణాలు తగ్గించడమే లక్ష్యం - డయాలసిస్ యూనిట్ ఏర్పాటుకు కృషి**
**- వచ్చే మార్చిలోగా కార్యాచరణ అమలు - రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సుభాష్**

**రామచంద్రపురం,మేజర్న్యూస్ :** సమాజం బాగుండాలంటే అందరికీ సంపూర్ణ ఆరోగ్యం ఉండాలనే స్ఫూర్తితో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు రుణం తీర్చుకునే దిశగా రాష్ట్ర కార్మికశాఖ మంత్రివాసంశెట్టి సుభాష్ వడివడిగా అడుగులు వేస్తున్నారు.ఒకప్రక్కఅభివృద్ధి,సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూనే మరో ప్రక్క సామాజిక సేవ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నారు. ఇప్పటికే వికలాంగులు, వితంతువులు, వృద్ధులు, నిరుద్యోగులు పట్ల తనకున్న ఔదార్యాన్ని చాటుకుంటూనే తన వ్యక్తిగత నిధులను సైతం హెచ్చిస్తూ.. ఎవరికి కష్టం వచ్చినా నేనున్నానంటూ ఆర్థిక సహాయం చేస్తూ, ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి జీవితంలో ఆనంద వెలుగులు నింపుతున్నారు.అదేకోవలో రామచంద్ర పురం నియోజకవర్గం ప్రజలు ఆరోగ్యవంతులై, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలనే మహెూన్నత లక్ష్యంతో 'ఆరోగ్యమే మహాభాగ్యం పైలట్ ప్రాజెక్టు' కు శ్రీకారం చుట్టారు. ఆ వివరాలను మంగళవారం మంత్రి సుభాష్ మీడియా ప్రతినిధుల సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రామచంద్ర పురం నియోజవర్గంలో హెల్దీ హార్ట్ మిషన్ ద్వారా హార్ట్ ఎటాక్లు నియంత్రించేందుకు కార్యచరణ రూపొందించామని, ఈ బృహత్తర కార్యక్రమానికి, ప్రముఖ వైద్యులు కోట సతీష్తో పాటు, సిఎస్ఆర్ నిధులను ఇచ్చేందుకు ఒకప్రైవేటు కంపెనీసహకారం తీసుకుంటున్నా మన్నారు. ముందుగా నియోజకవర్గంలో ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించి, ఆరోగ్యం పట్ల వారిలో చైతన్యం, అవగాహన కల్పిస్తామన్నారు. నేటి ఆధునిక జీవనశైలి, మానసిక ఆందోళన,ఒత్తిడి, మద్యం, ధూమపానం తదితర అంశాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తామన్నారు. ఎక్కువగా పురుషులు హృదయ సంబంధ వ్యాధులతోనూ, మహిళలు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులబారిన పడుతున్నారని,ఈవ్యాధులను గుర్తించేందుకు అవసరమైన స్క్రీనింగ్ టెస్ట్లు అతి తక్కువ నామమాత్రపు రుసుముతో నిర్వహిస్తామన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం వ్యక్తిగత నిధులను కూడా కేటాయిస్తానని మంత్రి సుభాష్హామీఇచ్చారు. రామచంద్ర పురంలో



రక్తనిధి,అనాధ ఆశ్రయాలు ఏర్పాటుచేసి ఆదుకుంటామన్నారు. ప్రముఖ వైద్యులుకోట సతీష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజవర్గ ప్రజలకు మేలు చేయాలని సదుద్దేశంతో మంత్రి సుభాష్ హెల్దీహార్ట్ మిషన్కు ముందుకు రావడం గర్వకారణం అన్నారు. వ్యాధి ప్రారంభ దశలోనే జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిఒక్కరూఏడాదికి ఒకసారైనా బిపి,షుగర్, కొలెస్ట్రాల్, 2డి ఎకో,టిఎంటి, క్రియాటినిన్ వంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. తొలుత వ్యాధిపై అవగాహన కలిగి ఉండడం, వ్యాధిని గుర్తించడం, వైద్యం అందేలా చేయడం, అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. హార్ట్ ఎటాక్ వచ్చిన వారికి 90 నిమిషాల్లో వైద్యం అందేలాచూస్తే మరణాల రేటును తగ్గించవచ్చునని అన్నారు. నూటికి 20% మందికే ఆధునిక వైద్యం అందుతుందని, మిగిలిన 80 శాతం ప్రజలకు వైద్య సహాయం అందించడమే మా కర్తవ్యం అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే ఆకాంక్షతో ప్రజలకు మేలు చేయాలనే తపనతో రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ తీసుకున్న నిర్ణయాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి సుభాష్ గారి ఆశయాలు సిద్ధించి కోరికలుసాకారం అవ్వాలనిమనమూ కోరుకుందాం.

# విద్యార్థుల ఉజ్వల భవితకు బాటలు

**- ప్రతి ఒక్కరిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు**
**- తల్లిదండ్రుల కంటే ఎక్కువ శ్రద్ధ చూపుతారు**
**- ఉద్యోగానికి గురైన పేరెంట్స్**
**- డైరెక్టర్, ప్రిన్సిపాల్ను సన్మానించిన అమెరికాలో చదువుతున్న విద్యార్థిని తల్లిదండ్రులు**

**ఎటపాక, మేజర్ న్యూస్ :** విద్యార్థుల ఉజ్వల భవితకు బాటలు వేస్తూ వారి భవిష్యత్తును తీర్చి దిద్దుతున్నారు, తల్లిదండ్రుల కంటే ఎక్కువగా వారి పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తూ ఉన్నత స్థాయికి చేర్చుతున్నారని శ్రీ ఆదిత్య హై స్కూల్ పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులు వివరిస్తూ ఉద్యేగానికి గురైయ్యారు. ఎటపాక మండలం తోటపల్లి స్కూల్లో చదివిన నందిగామ గ్రామానికి చెందిన బండారు శివాజీ కూతురు అంబిక నాయుడు ప్రస్తుతం అమెరికాలో మాస్టర్స్ పూర్తి చేసింది, కుమారుడు రాహుల్ నాయుడు హైదరాబాద్లో ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. వాళ్లిద్దరూ ఇటీవల స్వగ్రామం వచ్చారు. మంగళవారం వాళ్ళు చదివిన పాఠశాలకు వెళ్లి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండారు శివాజీ విద్యార్థుల పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం తీసుకుంటున్న జాగ్రత్తను కొనియాడారు. ప్రతి విద్యార్థిని గమనిస్తూ వారిలో పట్టుదలను పెంచుతూ నడిపిస్తున్న తీరు హర్షణీయమన్నారు. ప్రస్తుతం పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.



అనంతరం డైరెక్టర్ వెంకట్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల సమిష్టి కృషితోనే ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామన్నారు. పాఠశాలలో చదివిన విద్యార్థులు ఇతర దేశాలలో చదవడం అభినందనీయమన్నారు. దీంతో పాటు ఇంజనీరింగ్, మెడిసిన్, సాఫ్టవేర్ రంగాల్లో విద్యార్థులు రాణిస్తున్నారన్నారు.

కష్టే ఫలి అన్న సిద్ధాంతం నేను అనుసరిస్తానని అదే పద్ధతిని విద్యార్థులకు నేర్పిస్తున్నట్టు గుర్తు చేశారు. క్రమశిక్షణతో కూడిన విద్యే వారిని ఉన్నత శిఖరాలకు చేర్చుతుందన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు, తల్లిదండ్రులు డైరెక్టర్ వెంకట్, ప్రిన్సిపల్ రాజ్య లక్ష్మిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ ఇన్చార్జి కృష్ణ చైతన్య, వైస్ ప్రిన్సిపల్ నాగజ్యోతి, కిడ్స్ వైస్ ప్రిన్సిపల్ సత్య మల్లిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ పోటీలలో సీనియర్ విభాగంలో డిగ్రీ కళాశాల విద్యార్థులకు ద్వితీయ స్థానం




**రావులపాలెం,మేజర్న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల రావులపాలెంలో ద్వితీయ సంవత్సరం బీకాం చదువుతున్న విద్యార్థులు ఎన్.ఎస్. ఎమ్.రెడ్డి, యు.డి.భవాని, జి.సంధ్యారాణి, బి.వి.ఎన్.ఎల్.భార్గవి బృందం ఆంధ్రప్రదేశ్ కళాశాల విద్యశాఖ మరియు జాతీయ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థ హైదరాబాద్ వారి సౌజన్యంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల తణుకులో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి స్మార్ట్ ఆంధ్ర హేక్రాన్ వివిధ స్కిల్ డెవలప్మెంట్ పోటీలలో సీనియర్ విభాగంలో ద్వితీయ స్థానంలో గెలుపొందినారు. వీరికి 5000 రూపాయలు బహుమతి, మెమొంటో, ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగినది మరియు వీరు పర్యావరణానికి హాని లేని వస్తువులను ఏవిధంగా ఉపయోగించాలి అనేదానిపై అరటి బొందలతో భోజన, టిఫిన్ ప్లేట్లు, టీ కప్పులు మరియు ఇతర ప్రయోజనకరమైన వస్తువులను ఏ విధంగా తయారు చేయాలి, వాటి ఉపయోగం అనేదానిపై ప్రత్యేక ప్రాజెక్టు తయారు చేసి ఈ పోటీలలో ద్వితీయ స్థానంలో గెలుపొందినారు. వీరిని ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రీనివాసరావు, కామర్స్ అధ్యాపకులు బిపిన్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి ఎస్.అరుణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ బాబు, అధ్యాపకులు హరిబాబు, సిద్ధార్థ, శ్రీనివాస్, దుర్గాదేవి, యువరాజ్ తదితరులు అభినందించడం జరిగినది.

## క్రీడలతో మానసిక ఉల్లాసం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారిస్తే మంచి ఫలితాలు పొందవచ్చని ఎంపీడీవో వెంకట్ రామన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు కోనసీమ క్రీడోత్సవం ఆటలతో ఆరోగ్యం అనే నినాదంతో పాఠశాల విద్యార్థులకు మండల స్థాయి క్రీడా పోటీలను మహాత్మా గాంధీ ఎయిడెడ్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు.

మండలంలో గల 7, 8, 9 తరగతి హైస్కూల్ బాలురకు కబడ్డీ క్రికెట్ వాలీబాల్, కోకో మరియు అథ్లెటిక్స్ 100 మీటర్స్, 800 మీటర్స్, లాంగ్ జంప్, షాట్పుట్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామారావు, కరస్పాండెంట్ సెక్రెటరీ పిఎస్ రాజు, ఎంఈఓ వరప్రసాద్, పచ్చా సాహెబ్, సూపర్నెంట్ రామ స్వరూప్, పిఈటిలు తదితరులు ఉన్నారు.

# మహిళ అదృశ్యంపై కేసు నమోదు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని బొబ్బర్లంక గ్రామానికి చెందిన జెట్టం జ్యోతిర్మయి (20) మూడు సంవత్సరాల క్రితం వివాహం అయ్యి ంది. ఒక సంవత్సరం కాపురం చేసిన తర్వాత విడిపోయి విడాకులు తీసుకున్నారు. ప్రస్తుతం ధవళేశ్వరంలో కుట్టుమిషన్ నేర్చుకోవడానికి వెళుతూ ఉంది. ఎప్పటి లాగానే 5న ధవలేశ్వరం వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదు. దీంతో అన్న సతీష్ కుమార్ చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికి కనిపించకుండా పోయేసరికి మంగళవారం రిపోర్ట్ ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్.రాము తెలిపారు.

# కోడిపందాలు నిషేధం వాటిపై అధికారులు నిఘా పెట్టాలి

**- తహసీల్దార్ అచ్యుతకుమారి**



**పెరవలి, మేజర్ న్యూస్ :** రాబోయే సంక్రాంతి సందర్భంగా జూధాలు కోడిపందాలు జరగకుండా గ్రామాల్లో అధికారులు నిఘా పెట్టాలని క్రీడల పోటీలను ప్రోత్సహించాలని సంక్రాంతి ఆనందంగా జరుపుకునేలా చూడాలని పెరవలి మండల తాసిల్దార్ డి అచ్యుతకుమారి అన్నారు. పెరవలి మండల పరిషత్ సమావేశ మందిరంలో జనవరి 7వ తేదీ మంగళవారం సంక్రాంతి సందర్భంగా కోడి పందేములు నిషేధం మరియు కోడి పందేముల బరులు రెడీ చేయకుండా చూడవలేను అని మండల స్థాయి అధికారులకు మీటింగ్ నిర్వహించి ప్రభుత్వ ఉత్తర్వుల గురించి తెలియజేసి యున్నారు. ఈ సమావేశంలో పెరవలి ఏఎస్ఐ సూర్యచంద్రరావు ఎంపీడీవో సిహెచ్ వెంకటరమణతో పాటుకి గ్రామ రెవెన్యు అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, మరియు సచివాలయం సిబ్బంది హాజరయ్యారు.

# నిరంతర కృషి అభ్యాసం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధ్యం

**- ఎమ్ ఈ వో లు నిరంతర పర్యవేక్షణా బాధ్యత వహించాలి**
**- రానున్న వార్షిక 10వ తరగతిలో ఉత్తీర్ణత శాతం గణనీయంగా ప్రగతి చూపాలి**
**- సీ, డి గ్రేడ్ విద్యార్థులను ఉపాధ్యాయులు తరగతి వారీగా అడాప్ట్ చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రానున్న వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడంలో ప్రధానోపాధ్యాయులు కీలక పాత్ర వహించాల్సి ఉంటుందని కలెక్టరు పి ప్రశాంతి ఒక సందేశం ఇవ్వడం జరిగిందనీ జిల్లా పాఠశాల విద్యాధికారి కె వాసుదేవరావు తెలియ చేశారు. నిరంతర అభ్యాస్య ద్వారా మాత్రమే మెరుగైన ఫలితాలు సాధించడం సాధ్యం అన్నారు. మంగళవారం స్థానిక పిడింగొయ్యి ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ ఆవరణలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తో వార్షిక పరీక్షల నిర్వహణా పై ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పాఠశాల విద్యాధికారి కె వాసుదేవరావు మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు సబ్జెక్టు ఉపాధ్యాయులు రివిజన్ టెస్ట్ నందు మీ సహాయ సహకారములతో ఈ కార్యక్రమమును విజయవంతం చేసి, తద్వారా జిల్లా యొక్క ఉత్తీర్ణతా శాతం పెరుగుదలకు కృషి చేయవలెనని ఆశిస్తున్నట్లుపేర్కొన్నారు. 10వ తరగతితో పాటుగా మిగిలిన తరగతుల వార్షిక పరీక్షల నిర్వహణా, విద్యార్థుల్లో పఠనాసక్తి పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పునాది గట్టిగా ఉంటేనే ఎన్ని అంతస్తుల భవన నిర్మాణాన్ని చేపట్టడం సాధ్యం అవుతుందని తెలిపారు. అదే విధంగా ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలలో బోధన పద్ధతులు భవిష్యత్తుకు పునాది అన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి శిక్షణ ప్రణాళిక, సామాగ్రి ఇవ్వడం జరిగిందనీ, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య సంచాలకులు తదుపరి ఉత్తర్వుల మేరకు పై కార్యక్రమమునందు తగు మార్పులు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో ఉప విద్యాశాఖాధికారులు పాత్ర కీలకం అని డివిఈవో వాసుదేవరావు పేర్కొన్నారు. వారి, వారి డివిజన్ల యందు ప్రత్యక్షముగా టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష పాఠశాలలను భోధన తీరును పర్యవేక్షించాలన్నారు. ఇద్దరు మండల విద్యాశాఖాధికారి మరియు ప్రధానోపాధ్యాయులు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలలో తప్పనిసరిగా జరుగునట్లు తగు పర్యవేక్షణ చేయలన్నారు.

ఈ విద్యా సంవత్సరంలో రెగ్యులర్గా, ప్రైవేటుగా 25,723 మంది విద్యార్థులు పదోవ తరగతి పరీక్షలకు హాజరు కానున్నట్లు వాసుదేవ రావు తెలిపారు. గత ఏడాది 29,990 మంది విద్యార్థులు హాజరు కాగా 83.20 శాతం ఉత్తీర్ణత సాధించగా, సప్లిమెంటరీ పరీక్షల్లో 77.57 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఓపెన్ స్కూల్ పరీక్షల్లో అది 92.24 శాతంగా, 97.28 శాతంగా ఉందని తెలియ చేశారు. 2024-25 లో నూటికి నూరుశాతం సాధించాల్సి ఉంటుందనీ పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థుల కొరకు విషయమును సమ భాగములుగా విభజించి పునఃశ్చరణ తరగతులు నిర్వహిస్తూ వార్షిక పరీక్షల తరహాలో రోజు ఏ, బి గ్రేడుల వారికి 25 మార్కులకు, సి , డి గ్రేడుల వారికి 20 మార్కులకు నిర్వహించి వారి పఠనాసక్తి పెంచడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.
సమాధాన పత్రములను, తదుపరి ఉపాధ్యాయులే తప్పనిసరిగా మూల్యాంకనం చేసి విద్యార్థుల స్థాయిని బట్టి వారికి తగు సూచనలు, సహకారం అందించి. పేపర్లలోని తప్పులు సరిచేసి, రివిజన్ చేయించవలసి ఉంటుందన్నారు.. ఇందుకు సంబంధించి మెటీరియల్ మీకు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి పీరియడ్ నిర్వహణా, విద్యార్థుల ప్రతిభ , అదనపు తరగతులు, 10 వ తరగతి విద్యార్థుల కోసం ఆదివారం ప్రత్యేక తరగతులు తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్ లు శిక్షణా అందించి, సందేహాలను నివృత్తి చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటి డి ఈ వో లు, ఎమ్ వి ఈ వో లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# సృష్టికి మూలం అమ్మ

**- మహిళలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది**
**- మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్**



**కొవ్వూరు,మేజర్ న్యూస్ :** సృష్టికి మూలం అమ్మ అని ఆ అమ్మ ఓ మహిళే నని అటువంటి మహిళలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని కొవ్వూరు మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్ అన్నారు. మంగళవారం కొవ్వూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో కొవ్వూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో సిడిపిఓ మమ్మీ ఆధ్వర్యంలో కిషోరి వికాసం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలలోపు యుక్తవయసులో బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. చెడు ప్రలోభాలకు గురికాకుండా, భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని, అన్నారు. తల్లిదండ్రులు బాలికకు 18 సంవత్సరాలలోపు బాల్యవివాహాలు చేయడం వలన బాలికల భవిష్యత్తు కుటుంబానికే పరిమితమై వారి వికాసానికి అడ్డుపడుతు ందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండల పరిషత్ అధికారి సుశీల, ఐ సి డి సి కొవ్వూరు ప్రాజెక్ట్ అధికారి మమ్మీ, సూపర్వైజర్లు విజయలక్ష్మి, భాను, తదితర అంగన్వాడి సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు రీసర్వేను సద్వినియోగం చేసుకోవాలి

**- తహశీల్దార్ వెంకటలక్ష్మీ**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దాపురం మండలం, కట్టమూరు గ్రామంలో రీ సర్వే కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ఈ రీ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ వెంకటలక్ష్మీ పేర్కొన్నారు. మంగళవారం కట్టమూరు గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద రీ సర్వేపై రైతులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వెంకటలక్ష్మీ మాట్లాడుతూ ఈ రీ సర్వేలో 10 టీమ్లు పాల్గొంటాయని, వీటిలో 9 టీమ్లు ఫీల్డ్లో ఉంటాయని, ఒక టీమ్ కమ్యూనికేషన్ టీమ్గా వ్యవహరిస్తుందని తెలిపారు. ముందుగా గ్రామంలోని ప్రభుత్వ భూములు, గ్రామ సరిహద్దులను గుర్తించడం జరుగుతుందని, అనంతరం ఈ నెల 20వ తేది నుంచి రైతువారి రీ-సర్వే కార్యక్రమం చేపట్టి ముందుగా రైతులకు తెలియపరచడం జరుగుతుందని, కావున రైతులు రీసర్వే కార్యక్రమం సద్వినియోగం చేసుకుని, సహకరించాలని ఆమె కోరారు. ఏడి సర్వేయర్ ఎ.శ్రీనివాస్ సర్వే అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ అంబికాలమ్మ, మండల సర్వేయర్ సామోరు, వీఆర్వోలు నందూరి ప్రసాదరావు, వెంకటలక్ష్మీ, విలేజ్ సర్వేయర్లు, కూటమి నాయకులు, రైతులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలలో భాగంగా... ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్ బాబు, ఎంపీడీవో సీనియర్ అసిస్టెంట్ కీర్తి సమక్షంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతి, రెండవ బహుమతి, మూడవబహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఫాదర్ కిషోర్ బాబు మాట్లాడుతూ... సంక్రాంతి సంబరాలలో భాగంగా పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థుల తల్లితండ్రుల సమక్షంలో ముగ్గులు పోటీలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, ముగ్గుల పోటీలో పాల్గొన్న ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థుల తల్లితండ్రులకు సహకరించినందుకు ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో వారు రావడం కూడా చాలా సంతోషంగా ఉందన్నారు. పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంను పరిశీలించిన ఎంఈఓ వి.ఆర్.కె.చౌదరి



**పెద్దాపురం, మేజర్న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ ప్రైమరీ స్కూల్లో సమగ్ర శిక్షా ద్వారా నడపబడుతున్న భవిత కేంద్రం నందు మంగళవారం పెద్దాపురం మండల విద్యాశాఖాధికారి-2 వి.ఆర్.కె.చౌదరి ఫిజియోథెరపి పరిశీలించారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఫిజియోథెరపి కేంద్రంలో ప్రతీ మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించబడుతుందని భవిత పిల్లల తల్లితండ్రులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఓ తెలిపారు. మండలంలోని శారీరక వైకల్యం, మెదడు పక్షవాతం గల దివ్యాంగ పిల్లలకు ఈ భవిత కేంద్రంలో ప్రతీ మంగళవారం జరిగే ఫిజియోథెరపి సేవలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలనిన్నారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం సహిత ఉపాధ్యాయులు బి.దుర్గాప్రసాద్రెడ్డి, ఫిజియోథెరపిస్ట్ డా.అపర్ణ, భవిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెం డిపో మేనేజర్గా జి.జి.వి. రమణ



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెం డిపో మేనేజర్గా ఇప్పటివరకు పనిచేసి రిటైర్మెంట్ అయినవారి స్థానంలో నూతన డిపో మేనేజర్గా జి.జి.వి.రమణ సోమవారం జాయిన్ అయ్యారు. డిపో మేనేజర్గా చార్జ్ తీసుకున్న వెంటనే ఎమ్మెల్యే బండారు సత్యానంద రావును మర్యాదపూర్వకముగా కలిశారు. రావులపాలెం డిపో పరిధిలోని ప్రయాణికులకు మెరుగైన బస్సు సౌకర్యం కల్పించుటకు కృషి చేస్తానని, ప్రయాణికులు తమ యొక్క ఫిర్యాదులతోపాటు సలహాలు సూచనలు తెలుపుటకు ఈ నెల 9వ తేదీ గురువారం ఉదయం 11:30 నుండి 12:30 గంటల మధ్యలో డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ సెల్ నెంబర్ 9959225537 కు ఫోన్ నెంబర్కు నేరుగా ఫోన్ చేసి తమ యొక్క సూచనలు సలహాలు తెలియజేయాలని కోరారు.

# యాక్సెంచర్ ప్రాంగణ ఎంపికలలో ఆదిత్య విద్యార్థుల విజయకేతనం

**- ఉద్యోగం సాధించిన 141 మంది ఆదిత్య డిగ్రీ కళాశాలల విద్యార్థులు**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** బెంగళూరుకు చెందిన ప్రముఖ సి.ఎమ్.ఎమ్. లెవల్-5 సాఫ్ట్వేర్ కంపెనీ యాక్సెంచర్ సంస్థ యాజమాన్యం నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఉద్యోగాలకు ఆదిత్య డిగ్రీ కళాశాలలకు చెందిన 141 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్.నాయుడు తెలియజేశారు. డిగ్రీ అర్హతతో ఉద్యోగాలకు ఎంపికైన 141 మంది విద్యార్థులకు 3.5 లక్షలరూపాయల వార్షిక వేతనం లభిస్తుందని కంపెనీ హెచ్.ఆర్. ప్రతినిధులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి మాట్లాడుతూ కంపెనీ ఏదైనా ఉద్యోగ సాధనలో ఆదిత్య విద్యార్థులు ముందుంటారని, డిగ్రీ ప్రథమ సంవత్సరం నుండి విద్యార్థులకు క్యాంపస్ రిక్రూట్మెంట్, సాఫ్ట్ స్కిల్స్ లలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, డిగ్రీ కళాశాలల చరిత్రలో ఎక్కడా లేని విధంగా విద్యార్థులకు మల్టీనేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు కల్పించడం కేవలం ఆదిత్య కే సాధ్యమని అన్నారు. ఉద్యోగం కావాలంటే ఆదిత్య' అనే విద్యార్థుల, తల్లిదండ్రుల కలను నెరవేరుస్తూ ఆదిత్య డిగ్రీ కళాశాలలు ముందుకు సాగుతున్నాయని అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు అన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన 141 మంది విద్యార్థులను, విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన అధ్యాపక బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ ఎన్ సుగుణారెడ్డి ,అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు, ప్రిన్సిపాల్స్ కె కరుణ, డి బ్యూలా, ఎండి షాహిద్దిన్, సిహెచ్ ఫణి కుమార్, షేక్ రెహమాన్, డి రామకృష్ణ ప్లేస్మెంట్ కో-ఆర్డినేటర్స్ వి.ఎస్.ఎన్. కుమార్, కిషోర్ తదితర అధ్యాపకులు అభినందించారు.

# 51 మంది బిటెక్ విద్యార్థులకు స్కాలర్షిప్స్ అందజేత



**కాకినాడ, మేజర్న్యూస్ :** జెఎన్టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె)లో మంగళవారం ఉదయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం సెమినార్ హాలు నందు బీటెక్ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యనభ్యసిస్తున్న 51మంది విద్యార్థులకు కాకినాడ ఇంజనీరింగ్ అలూమ్ని ట్రస్ట్ ఫర్ సర్వీస్ (కీట్స్) మరియు లక్ష్మి ఫౌండేషన్ల సంయుక్తంగా స్కాలర్షిప్స్ను అందజేశారు. యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్) ప్రొ.ఎం.స్వరూపారాణి అధ్యక్షతనజరిగినఈ కార్యక్రమానికి ఇన్ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్ జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా అతిథులుగా ఓఎస్డి & సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొ.డి.కోటేశ్వరరావు, ఐక్యూఏసి ఇన్ఛార్జి డైరెక్టర్ ప్రొ.ఎంహెచ్ఎం.కృష్ణప్రసాద్, ఇన్ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్రావు, వైస్ ప్రిన్సిపాల్ (అకడమిక్స్) ప్రొ.జివిఎస్ఆర్.దీక్షితులు, కీట్స్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీలు కె.రమేష్, ఎం.సంపత్కుమార్లు విచ్చేశారు.ఈ సందర్భంగా ఇన్ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్జి.మురళీకృష్ణ మాట్లాడుతూ యుసిఇకెలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆర్థికంగా వెనుకబడిన, మెరిట్ విద్యార్థులు 30మందికి కీట్స్ సంస్థ ద్వారాను మరియు బాలికా విద్యార్థులకు లక్ష్మి ఫౌండేషన్ ద్వారా 21మందికి రూ.20వేలు చొప్పున మొత్తం 51మంది విద్యార్థులకు స్కాలర్షిప్స్ అందజేయడం అభినందనీయమన్నారు. అమెరికాలోని విశ్వవిద్యాలయాలలో ప్రవేశాలకు సంబంధించి విద్యార్థులకు కీట్స్ సంస్థ మార్గదర్శకం చేస్తుందన్నారు. విద్యతో పాటు ఆరోగ్యం, పారిశుద్ధ్యం, వైద్య శిబిరాలు, నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు, మొక్కలు నాటడం, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం,
మంచినీటి సదుపాయం కల్పించేందుకు కీట్స్ సంస్థ అహర్నిశలు కృషి చేయడం అభినందనీయమన్నారు. ఓఎస్డి ప్రొ.డి.కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఈ స్కాలర్షిప్స్ను సద్వినియోగపర్చుకుని ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తమ వంతు ప్రయత్నం చేయాలని సూచించారు. పేదరికం ద్వారా విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకూడదనే సదుద్దేశ్యంతో ప్రతిభావంతులైన విద్యార్థులకు తమ సంస్థ తరపున స్కాలర్షిప్స్ను అందజేస్తున్నామని కీట్స్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీలు కె.రమేష్, ఎం.సంపత్కుమార్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు, రిటైర్డ్ ప్రొఫెసర్లు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోక్సో కేసులో నిందితుడికి 30 సంవత్సరాలు జైలు శిక్ష

**- ఫోక్సో కేసులో సంచలన తీర్పునిచ్చిన జిల్లా జడ్జి కె. శ్రీదేవి**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** 2019లో పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్లో నమోదైన ఫోక్సో కేసులో నిందితుడికి 30 సంవత్సరాల జైలు శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధిస్తూ... జిల్లా జడ్జి కే. శ్రీదేవి సంచలన తీర్పునిచ్చారు. ఈ మేరకు పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ పత్రిక ప్రకటన విడుదల చేశారు. కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ వారి కోర్ట్ ట్రైల్ మీద స్వీయ పర్యవేక్షణ సత్ఫలితాలను ఇస్తుందని, పిఠాపురం పట్టణం, జగ్గయ్య చెరువు కు చెందిన ఫిర్యాది కరగపాటి వీర వెంకట సత్యనారాయణ యొక్క పిర్యాదు ప్రకారం తమ ఇద్దరు కుమార్తెలైన బాధిత బాలికలను జగ్గయ్యచెరువు కు చెందిన నిందితుడు భగవతి హేమంత్ కుమార్ తండ్రి వెంకట రమణ గత రెండేళ్ల నుంచి ప్రేమ పేరుతో వంచించి మరియు వివాహం చేసుకొంటానని
చెప్పి ఒకరికి తెలియకుండా మరొకరిని అనేక సార్లు శారీరకంగా అనుభవించాడు అని ఇచ్చిన ఫిర్యాదుపై అప్పటి పిఠాపురం టౌన్ పోలీసు స్టేషన్ ఎస్సై శోభన్ కుమార్ క్రైమ్ నెంబర్ 93/2019 యు/సెక్షన్ 376(2)ఎన్, 420, 324, 506 ఆర్/డబ్ల్యు 109 ఐపిసి సెక్షన్ 5(%శ్రీ%) ఆర్/ డబ్ల్యు 6 ఆఫ్ గా కేసు నమోదు చేయగా ఫోక్సో యాక్ట్ గా అప్పటి సబ్-డివిజనల్ పోలీసు అధికారి దర్యాప్తు చేసి చార్జి షీటు వేసినారని పేర్కొన్నారు. విజయవంతమైన ట్రైల్ పూర్తయ్యేలాగా పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్, జి. శ్రీనువాస్ మరియు పిఠాపురం టౌన్ సబ్-ఇన్స్పెక్టర్ వి. మణి కుమార్ కృషి చేయగా... ఫోక్సో కోర్టు హెడ్ కానిస్టేబుల్ వి. కిశోర్ సాక్షులను సకాలంలో గౌరవ కోర్టులో ప్రవేశపెట్టడంలో శ్రద్ధ తీసుకోవడంతో కాకినాడ స్పెషల్ జడ్జి ఫర్ ట్రయిల్ అఫ్ ఫోక్సో యాక్ట్ -2012 కోర్టు, కాకినాడ తూర్పు గోదావరి జిల్లా జడ్జి కె. శ్రీదేవి వారు... ముద్దాయి భగవతి హేమంత్ కుమార్ హేమంత్, తండ్రి వెంకట రమణ, జగ్గయ్య చెరువు, పిఠాపురం అనువారికి 07 జనవరి 2025 వ తేదీన 30 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.10,000/- లు జరిమానా విదించినారు. అలాగే ఇద్దరు భాదిత బాలికలకు ప్రభుత్వం తరపున ఒక్కరికి రూ.2,00,000/- ల చొప్పున నష్ట పరిహారం అందించవలసినదిగా ప్రభుత్వాన్ని ఆదేశించడమైనదన్నారు. ఈకేసులో ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గంటి రత్నబాబు గట్టిగా తమ వాదనలను వినిపించారు.

## పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, ఎస్పి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లాలో మూడు రోజుల అధికార పర్యటనలో భాగంగా విచ్చేసిన పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ కె. కైలాష్ నాథన్ కు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పి డీ నరసింహ కిషోర్ లు స్వాగతం పలికారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకున్నారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి కొవ్వూరు చేరుకుని రాత్రి బస చెయ్యడం జరుగుతుందని అధికార యంత్రాంగం తెలియ చేశారు. జిల్లాకి చేరుకున్న పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ కె. కైలాష్ నాథన్ కు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పి డీ నరసింహ కిషోర్ , ఎయిర్ పోర్టు డైరెక్టర్ జ్ఞానేశ్వర్, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్ సాదర స్వాగతం పలకడం జరిగింది. పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ కె. కైలాష్ నాథన్ కొవ్వూరులో రాత్రి బస చేసిన అనంతరం బుధవారం జనవరి 8 వ తేది ఉదయం యానంకు బయలుదేరి వెళ్ళడం జరుగుతుంది. 21వ యానం పీపుల్ కల్చర్ ఫెస్టివల్ 2025 వేడుకల్లో మరియు 23వ యానం ఫ్లవర్ షో 2025 ప్రదర్శనలో పాల్గొనీ, రాత్రి బస చేస్తారు. గురువారం 9 వ తేదీ యానం నుంచి బయలుదేరి ఉదయం 9.45 కి మధురపూడి విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుంచి ఉదయం 10.15 కు బయలుదేరి హైదరాబాద్ వెళ్లడం జరుగుతుంది. 9 వ తేదీ ఉదయం యానం నుంచి బయలుదేరి రాజమండ్రి విమానాశ్రయానికి ఉదయం 9.45 కు చేరుకుని హైదరాబాద్ వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు. పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ విమానాశ్రయంలో స్వాగతం పలికిన వారిలో ఆర్డీవో లు ఆర్ కృష్ణ నాయక్ , ఎయిర్ పోర్టు డైరెక్టర్ జ్ఞానేశ్వర్ రావు, తహసిల్దార్ వి సుస్వాగతం, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
బుధవారం,
8 జనవరి 2025
3

## సీనియర్ పాత్రికేయులు నకిరెడ్డి విష్ణును పరామర్శించిన రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, ప్రముఖ పారిశ్రామికవేత్త కర్రీ రామచంద్రారెడ్డి



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జే.కొత్తూరు గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు నకిరెడ్డి విష్ణు ఇటీవలే అనారోగ్యానికి గురై కాకినాడ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స చేయించుకుని తన స్వగ్రామం జె కొత్తూరు గ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విష్ణును మంగళవారం రాష్ట్ర ఆర్యవైశ్య డెవలప్మెంట్ & వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ప్రముఖ పారిశ్రామికవేత్త కర్రీ రామచంద్ర రెడ్డి (శ్రీనివాస్ రెడ్డి) పరామర్శించి యోగక్షేమాలు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు బద్ది సురేష్, తిరుమలాయపాలెం మాజీ సర్పంచ్ మాతం శెట్టి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## కుమారదేవరం రిచ్‌ను సందర్శించిన జెసి చిన్న రాముడు



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** విశాఖపట్నం జిల్లాకు చెంది హౌసింగ్ నిర్మాణ కార్యక్రమం కు ఇసుక సరఫరా చేసేందుకు కుమారదేవరం రిచ్ ను కేటాయించడం జరిగిందనీ, క్షేత్ర స్థాయిలో సరఫరా విధానం పరిశీలించినట్లు జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. ఇసుక రవాణా వ్యవస్థ మరింత మెరుగ్గా నిర్వహించాలని బోట్స్ మ్యాన్ సొసైటి సభ్యులకు జెసి సూచించారు. త్వరలో మరో 16 ఒపెన్ రిచెస్ ద్వారా 77 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుందని, అందుకు అనుగుణంగా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా మైన్స్ అండ్ జువలిజికల్ అధికారి డి .ఫణి భూషణ్ రెడ్డి, కొవ్వూరు తహసిల్దార్ దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

**- ఐక్యమత్యంతో ముందుకు వెళదాం**
**- పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన మంత్రి సుభాష్**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అధ్యక్షతన రామచంద్రపురం పట్టణ కార్యకర్తల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజవర్గంలో పార్టీ సభ్యత్వాలు 55 వేలకు పైగా, పట్టణంలో 11 వేలకు పైగా నమోదు చేసుకుని నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకున్నామన్నారు. కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుంది అన్నారు. రామచంద్రపురం పట్టణంలో కార్యకర్తలంతా ఐక్యంగా ఉండి, పార్టీ కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లాలని, కార్యకర్తలే పార్టీకి బలమని అన్నారు. స్థానికంగా ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను గుర్తిస్తామని, ఎవరూ నిరాశ చెందనవసరం లేదన్నారు. పార్టీ సభ్యత్వాలు నమోదులోనూ, నీటి సంఘాల ఎన్నికల్లో సమిష్టిగా కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నిబద్ధత కలిగిన తెలుగుదేశం పార్టీలో అందరూ కుటుంబ సభ్యుల వలే కలిసిమెలిసి ఉండాలని కోరారు. త్వరలోనే సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసి, పార్టీని గ్రామ గ్రామాన మరింత బలోపేతం చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీకు కార్యకర్తలే బలమని, ఎల్లప్పుడూ కార్యకర్తల వెన్నంటే ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

**- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను కోరిన ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాబోయే సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరారు. మంగళవారం ఆయన కాకినాడ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల బారిన పడి వాహనచోదకులు మృత్యువాత పడుతున్నారని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్న సామర్లకోట-కాకినాడ ఏడిబి రోడ్డులో తరచూ ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతోపాటు రాత్రి సమయాల్లో లైటింగ్ లేని ప్రదేశాల్లో తాత్కాలిక ఏర్పాట్లు చేయాలని కోరారు. అలాగే రాత్రి సమయాల్లో సిబ్బంది గస్తీని మరింత పెంచి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా చేపట్టాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కోరారు.

## నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ సొమ్ము చెల్లించాలి

**- ఐటిడిఏ పీఓ, సబ్ కలెక్టర్‌ను కలిసిన బాధితులు**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులైన దేవీపట్నం మండలం కత్తనాపల్లి గ్రామానికి రావాల్సిన ఆర్ అండ్ ఆర్, ఇళ్ల నష్ట పరిహారాలు డబ్బు వెంటనే బాధిత గిరిజనులకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రంపచోడవరంలో సబ్ కలెక్టర్, ఐటీడీఏ పిఓ ను కత్తనాపల్లి గ్రామస్తులు కలిసారు. దేవీపట్నం మండలం కొండమొదలు పంచాయతీ పరిధిలోని కత్తనాపల్లి గ్రామంలో 70 గృహాలకు నష్టపరిహారాలు కానీ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కానీ ఇంతవరకు వేయలేదన్నారు. గ్రామస్తులు పాత ఊరు ఖాళీ చేసి పునరావాస కాలనీలకు వచ్చి మూడు సంవత్సరాలు అయిపోతున్నా ఇంతవరకు ఎటువంటి నష్టపరిహారాలు ఇవ్వలేదని తెలిపారు. ఇదే విషయంపై సంబంధిత అధికారులు, అప్పటి సబ్ కలెక్టర్ గతంలో మాట్లాడుతూ మీరు ఖాళీ చేసి వచ్చిన వెంటనే మీ అకౌంట్లో డబ్బులు పడతాయని, అన్ని బిల్లులు పెట్టేసామని హామీలు ఇచ్చారన్నారు. అదే సమయంలో అనేకసార్లు గ్రామ పెద్దలు కలిసినప్పుడు బిల్లులన్నీ పెట్టేసాం, డబ్బులు పడిపోతాయని ఇప్పటివరకు చెబుతూ వచ్చారు కానీ ఇప్పటికే అన్ని గ్రామాలకు డబ్బులు పడినా కత్తనాపల్లి గ్రామానికి ఎటువంటి నష్టపరిహారాలు అందలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై నిలదీస్తూ కత్తనాపల్లి గ్రామస్తులు రంపచోడవరం ఐటిడిఏ కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ ను కలిసి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు ఇక్కడికి రావడానికి కనీసం రవాణా ఖర్చులకు డబ్బులు లేక అప్పులు చేసి వచ్చామని తెలిపారు. ఇక్కడికి వచ్చాక ఎటువంటి ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని, చేసిన అప్పులు వడ్డీలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అయిన ప్పటికీ నాలుగు సంవత్సరాలుగా ఇప్పటివరకు తమకు బిల్లులు పెట్టకుండా అధికారులు తమపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని, వారి నిర్లక్ష్యం ఫలితంగా తమకు ఇప్పుడు డబ్బులు పడలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయంపై ఐటీడీఏ పిఓ, సబ్ కలెక్టర్ స్పందించి, బిల్లులు పెట్టడంలో పెండింగ్ ఉంది ఇకపై అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కొండమొదలు సర్పంచ్ వేట్ల విజయ, ఏజన్సీ గిరిజన సంఘం జిల్లా నాయకులు వంజం జోగారావు నాయకత్వం వహించారు.

## మెడ్వే సంజీవని హాస్పిటల్ వారిచే సీలంవారిపాలెం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** మెడ్వే సంజీవిని హాస్పిటల్ డాక్టర్ నజిమ్ ఉద్దిన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు సెంటర్ హెడ్ ఆర్.దినేష్ పేర్కొన్నారు. మంగళవారము యు.కొత్తపల్లి మండలం సీలంవారిపాలెం గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో చుట్టుపక్కల గ్రామస్తులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని తమ అనారోగ్య సమస్యలను డాక్టర్‌కి విన్నవించి తగు సూచనలు, సలహాలు తెలుసుకోవడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ ఎ.శ్రావణి, డాక్టర్ నజిమ్ ఉద్దిన్ (జనరల్ మెడిసిన్) పాల్గొని 200 మందికి పైగా ఉచిత మందులు ఇవ్వడమే కాకుండా గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఉచితంగా ఈసీజీ తీయడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపు నందు జనరల్ మెడిసిన్, గైనిక్, ఆర్థోపెటిక్, ఐవిఎఫ్ సేవలు అందించడం జరిగింది. ఈ క్యాంపు నందు ప్రత్యేకంగా కుటుంబంలో సంతానలేమి కలవారికి డాక్టర్ ఎన్ కిన్నెర మెడ్ సంజీవని ఐవిఎఫ్ స్కానింగ్ సెంటర్ ద్వారా పరిశీలించి కౌన్సిలింగ్‌తో తగు సూచనలు చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యులు, తోటి సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఆయుర్వేద వైద్యులు ఇంటి నిర్మాణ సామాగ్రి వితరణ



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలోని శ్రీనగర్ కాలనీ దమ్మక్కపేట కు చెందిన కొండారెడ్డి సూత్రు వెంకట రామారావు ఇల్లు గురువారం అగ్ని ప్రమాదానికి గురి కావడం జరిగింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేని కారణంగా ఇంటి సామాగ్రితోపాటు వంట సామాగ్రి బట్టలు విలువైన వస్తువులు పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు నాలుగు లక్షల విలువ ఆస్తి నష్టం వాటిలిందని అంచనా. మంగళవారం ఆ అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని ఆయుర్వేద వైద్యులు, జెకె సిటీ చైర్మన్ డాక్టర్ జమాల్ ఖాన్ సందర్శించి 20వేల రూపాయల విలువచేసే ఇనుప పైపులను, సిమెంట్ రేకులను అందజేయడం జరిగింది. ఘటన జరిగినరోజు 5000 రూపాయలు కూడా ఆయన బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మండల వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా జామాల్‌ఖాన్, ప్రభుత్వం కంటే ముందుగానే స్పందించి బాధిత కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడంలో ముందున్నారని, ఆయన సేవలో మరింత ప్రజలకు ఉపయోగపడేలా మునుమందుకు కొనసాగాలని ఈ సందర్భంగా తెలియజేశారు. స్థానికులు, బాధిత కుటుంబీకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపినారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు, ఎస్టీ సెల్ నాయకులు కనితి మధు, తెలుగు యువత మండల అధ్యక్షులు నల్లజాల మధు, సోడి నాగమణి, ఎస్కే రసూల్, రాచూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చింతాడ హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్‌ను తనిఖీ చేసిన అధికారుల బృందం



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** గొల్లలగుంటలో నడపబడుచున్న చింతాడ హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ను 6 గురు అధికారుల బృందం మంగళవారం ఇన్ఫెక్షన్ చేశారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకట్రావు మాట్లాడుతూ పిల్లలతో హాస్టల్ నడిపే స్వచ్ఛంద సంస్థలు మరియు స్వచ్ఛంద సంస్థలు జే జే యాక్ట్ , సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఈ 3 డిపార్ట్మెంట్ ల పరిధి లో ఏదొక డిపార్ట్మెంట్ లో రెజిస్టర్ అయి ఉండాలి. లేని పక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయి. అన్నారు. అందులో భాగంగా చిందడా స్వచ్ఛంద సంస్థ జే జే యాక్ట్‌లో రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న నందున ఈరోజు ఇన్ఫెక్షన్ చేయుటకు వచ్చామని ఇంకా జగ్గంపేట మండలంలోఏమైనా పిల్లలతో నడిపే సంస్థలు ఉంటే దరఖాస్తు చేసుకోగలరు అని అన్నారు. డిపివో ఎం. చంద్రశేఖర్, సిడిపివో ఎం.పూర్ణిమ, పివో ఐసి కె.శ్రీనివాసరావు, ఎన్ఐసి జె.విజయ, ఎల్‌సిపి ఎం.సుధాకర్ టీం గా ఇన్ఫెక్షన్ చేశారు.

గొల్లలగుంట శివారులో గత సంవత్సరం నుంచి నిర్వహిస్తున్న ట్రస్టులో సుమారు 25 మంది చిన్నారు లు ఉండగా వారికి అందుతున్న సౌకర్యాలను వసపరిశీలించారు. విద్యార్థుల కోసం ట్రస్ట్ నిర్వాహకులు సమకూర్చిన బెడ్స్ , ఫ్యాన్లు, డైనింగ్ హాల్, ఆటస్థలం, సీసీ కెమెరాలు , ఆహారం మెనూ, విద్యార్థుల వివరాలను పొందుపరిచే రిజిస్టర్ లను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని నిర్వాహకులకు సూచించారు. ట్రస్ట్ నిర్వహణ వసతులపై నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు.

## ఎంపీ ఉదయ్ శ్రీనివాసుని కలిసిన అన్నవరం దేవస్థానం ఈవో సుబ్బారావు



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఈవో సుబ్బారావు కాకినాడ జిల్లా ఎంపీ ఉదయ శ్రీనివాసులు కాకినాడ పార్టీ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శ్రీ స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దామోర్ల కృష్ణారావు పాల్గొన్నారు.

## కిశోర బాలికలు మంచి - చెడులపై అవగాహన కలిగి ఉండాలి

**భీమడోలు,మేజర్‌న్యూస్ :** కిశోర బాలికలు మంచి- చెడు స్పర్శల మధ్యగల అంతరాయం గురించి అవగాహన కలిగి ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి కోరారు. భీమడోలు హైస్కూల్లో మంగళవారం సాయంత్రం కిశోర్ బాలికా వికాసం 2.0 కార్యక్రమంపై అవగాహన సదస్సును నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ, కిశోర్ బాలికల సంక్షేమం కోసం ప్రభుత్వం గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేసిందన్నారు.

దీనికి సచివా లయ మహిళా సంరక్షణ అధికారి కన్వీనర్‌గా వ్యవహరిస్తారని, వివిధ విభాగాలకు చెందిన మరొక ఐదుగురు సభ్యులుగా ఉంటారని తెలిపారు. వీరు బాల్యవివాహాల నిరోధం, పొస్కో చట్టం ఉల్లంఘన, స్వీయ రక్షణ చేసుకునే విధానం,వృత్తి విద్య, జీవనోపాధి అవకాశాలు వంటి అంశాలలో కిశోర బాలికలకు అవసరమైన సలహాలు ,సూచనలు చేయడంతో పాటు వివిధ రూపాలలో సహకరిస్తారని పేర్కొన్నారు. వారికి ఏమైన ఇబ్బం దులు ఎదురైతే 1908 ఫోన్ నెంబర్ సహకారం తీసుకోవడం వంటి అంశాలు గురించి తెలియజేస్తారని చెప్పారు.

## సాంప్రదాయ గ్రామీణ క్రీడలు ముగింపు వేడుకల్లో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్, జ్యోతుల మణమ్మ, పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు





కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 7 : కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జగ్గంపేట సిఐ %=ఖ% శ్రీనివాస్ ఆధ్వర్యంలో జగ్గంపేట ఎస్సై రఘునందన్ రావు, కిర్లంపూడి ఎస్సై సతీష్, గండేపల్లి ఎస్సై శివబాబు నేతృత్వంలో ఈనెల రెండవ తారీఖున ప్రారంభించిన సాంప్రదాయ గ్రామీణ క్రీడలు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ మరియు జ్యోతుల మణమ్మ గారు. ముందుగా సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగి మంటను జ్యోతుల మణమ్మ గారు వేయడం జరిగింది.గత ఐదు రోజుల నుంచి పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో జగ్గంపేట కాపు కళ్యాణ మండపం ఆవరణలో ఈ సాంప్రదాయ క్రీడలు నిర్వహించడం జరిగింది. ఈ క్రీడలు పోటీలలో జగ్గంపేట నియోజకవర్గంలో గ్రామాల నుండి అనేక జట్లు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన అన్ని జట్లకు దాతల సహకారంతో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మరియు జ్యోతుల మణమ్మ గారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి మరియు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు అందరికీ తుమ్మలపల్లి రమేష్ గారి ఆర్థిక సహాయంతో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అత్తులూరి నాగబాబు , %ంజం% అప్పలరాజు, మారిశెట్టి భద్రం సూరంపాలెం బాలు, మాదారపు వీరబాబు, జీను మణిబాబు, సూరపరెడ్డి నరేష్, రాజనాల శ్రీను, కాకిలేటి బాబ్జి, సుంకర శ్రీను, నార్ల దినేష్,జనసేన తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు

## పీఎం విశ్వకర్మ యోజన శిక్షణా కేంద్రం ప్రారంభం

**కైకలూరు,మేజర్ న్యూస్:** కైకలూరులో విద్యాంజలి కాలేజీ ఆవర ణలో పీఎం విశ్వకర్మ యోజన ట్రైనింగ్ సెంటర్ ప్రారంభించిన రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ లంక రత్నారావు ఈ సందర్భంగా కార్పొరేషన్ డైరెక్టర్ లంకా రత్నారావు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఈ పథకం చేతివృత్తి దారులైన నాయి బ్రాహ్మణ అలాగే ప్రతి సేతి వృత్తిదారు డు ఈ ట్రైనింగ్ సెంటర్లో ట్రైనింగ్ తీసుకుని వారు జారీ చేసే సర్టిఫికెట్ ఆధారంగా ప్రభుత్వ బ్యాం కుల్లో న్లకు అర్హత పొందే విధంగా ఈ కార్యక్రమాన్ని మన భారత ప్రధాని ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి చేతి వృత్తి దారుడు వినియోగించుకోవలసినదిగా కార్పొరేషన్ డైరెక్టర్ లంకా రత్నారావు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు కొత్తపల్లి విజయకుమార్, మలువల అచ్చారావు, కొత్తకోట స్వామి, మాటూరి పండు, నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సోదరులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కారానికి అర్హులంతా దరఖాస్తు చేసుకోవాలి

**- తహసిల్దార్ సత్యనారాయణ**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** భూ సమస్యలు పరిష్కారం కావడానికి అర్హులంతా గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలని స్థానిక తహసిల్దార్ అల్లు సత్యనారాయణ అన్నారు. మంగళవారంరాజవొమ్మంగి గ్రామ సచివాలయం వద్ద తహసిల్దార్ అల్లు సత్యనారాయణ ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గొల్లపూడి రమణి అధ్యక్షతన నిర్వహించిన సభలో పలు భూ సంబంధిత అర్జీలను ప్రజల నుండి రెవెన్యూ అధికారులు స్వీకరించారు. రెవెన్యూ గ్రామ సభల ద్వారా వారసులకు పట్టాలు ఇచ్చి హక్కులు కల్పించడం, సరి హద్దులు. సర్వే నెంబర్లు కొలతలు సరి చేసుకోవడం జరుగుతుందని ఎంపీపీ వెంకట లక్ష్మీ, సర్పంచ్ రమణి అన్నారు. మీ భూమి మీ హక్కు లో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులకు ప్రజలు వచ్చి భూ సమస్యలు పరిష్కరించుకోవాలని గొల్లపూడి పెద్ది రాజు అన్నారు.డిప్యూటీ తాసిల్దార్ కరీముల్లా, ఆర్ ఐ చెల్లయ్యమ్మ, , విఆర్వో సూర్యకాంతం, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, సచివాలయం సిబ్బంది,కనిగిరి వీరబాబు, రైతులు వున్నారు.

## కొల్లేరు మత్స్యకారుల జీవనోపాధిని కాపాడాలి





**కైకలూరు,మేజర్ న్యూస్ :** కొల్లేరు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కైకలూరు ట్రావెల్స్ బాంగ్లాలో ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల కొల్లేరు సంఘం నాయకులు సమావేశం నిర్వహి ంచారు. ఇప్పటికే కొల్లేరులో జీవనం సాగించేందుకు ప్రజలు అనే ప్రయాసలు పడుతున్నారని ఈ నేపథ్యంలో సాంప్రదాయ వేటను కొనసాగించే చెరువులు సైతం అటవీ శాఖ అధికారులు ధ్వంసం చేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని కొల్లేరు మత్స్యకారుల జీవనానికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని కొల్లేరు సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డీ సాధికార రాష్ట్ర కన్వీనర్ బలే ఏసు రాజు, నాయకులు సైదు సత్యనారా యణ, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు త్రినాధ రాజు, మండవల్లి జడ్పిటిసి ముంగర మల్లికార్జున, జనసేన నాయకులు కొల్లిబాబి రెండు జిల్లాల కొల్లేరు లంక గ్రామాల పెద్దలు సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.